విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 23 సెప్టెంబర్ 2024 8 పేజీలు

కేసుల నుంచి తప్పించుకో లేవు

- చేసిన పాపాలు వెంటాడుతునే ఉంటాయి..
- 'బాలినేని' అవినీతి మొత్తం బయటకు తీస్తాం
- నాపై 32కేసులు బానాయించారు..
- నేను పార్టీ మారితే రాజకీయాల్లో ఉండను
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

విశాలాంధ్ర – టంగుటూరు : బాలినేని శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో చేరిన కేసుల నుంచి తప్పించుకోలేడని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆరోపించారు. స్వగ్రామం తూర్పునాయుడుపాలెంలో ఆదివారం మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 17వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకాశం జిల్లాను బాలినేని సర్వనాశనం చేశాడని, తనపై 32 కేసులు పెట్టించాడని గుర్తు చేశాడు. జనసేనలో చేరకముందే బాలినేని బెదిరింపులకు పాల్పడు తున్నాడని దామచర్ల ఫైర్ అయ్యారు. ఏదైనా అనుకోని ఇబ్బందులు తలెత్తితే రాజకీయాలు వదిలేస్తాం అంతేకానీ వేరే పార్టీలోకి వెళ్లే పరిస్థితి దామచర్ల కుటుంబంలో రాదని అన్నారు. వ్యవస్థలు పూర్తిగా నాశనం అయ్యాయని అధికారం లేకుండా నాలుగైదు రోజులు కూడా లేకుండా ఉండలేకపోతున్నారన్నారు. వాళ్లు గత ఐదు సంవత్సరాలలో చేసిన పాపాలు అవినీతి నుండి తప్పించుకోవడానికి పార్టీ మారాలని ఒక పెద్ద మనిషి తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. పార్టీలో చేరక ముందే జనసేనలోకి వెళుతున్నాం మేము చెప్పిన వారికి పదవులు ఇవ్వాలి తమ కార్యకర్తలకు ఇబ్బంది కలిగిస్తే అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని అప్పుడే మొదలు పెట్టాడని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రకాశం జిల్లాలో చినికి చినికి వైఎస్ఆర్సిపి పార్టీని ప్రకాశం జిల్లాలో సర్వనాశనం చేసిన వ్యక్తి అని అన్నారు. ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీని నామరూపాలు లేకుండా చేస్తానన్న పెద్దమనిషి ఈరోజు ఆ పార్టీని వదిలేసి దిక్కు దశాన లేకుండా జనసేనలో చేరుతున్నాడని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుండి ఆయన బయటకు రావడం వారి వ్యక్తిగత విషయమని అన్నారు. ఎన్నికల సమయంలో నాతో పాటు ప్రతి గడపగడపకు తిరిగిన జనసేన కార్యకర్తలు ఉన్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం వారు కష్టాలు పడి కేసులు పెట్టించుకుని ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వారందరికీ తగిన గౌరవం కల్పిస్తూ రాబోయే రోజులలో అన్ని విధాలుగా అండదండగా ఉంటామన్నారు. నువ్వు ఆ పార్టీలో ఉన్న ఏ పార్టీలో ఉన్న కేసులు నిన్ను వదలవని బాలినేనిని హెచ్చరించారు. నీవు ఎన్ని పాపాలు చేసావో ఎంతమందిని ఇబ్బంది పెట్టావో అవన్నీ నిన్ను వదిలిపెట్టవని నీవు నీ కొడుకు చేసిన అవినీతి పనులను మొత్తం బయటకు తీస్తామని హెచ్చరించారు. నీవు ఎక్కడికి పోతావు నిన్ను ఏ పవన్ కళ్యాణ్ కాపాడుతాడో తప్పక ప్రజలందరూ చూస్తారు అన్నారు. నీవు ఏ పరిస్థితుల్లో పార్టీ మారుతున్నావో జిల్లా ప్రజలందరికీ తెలుసునని పార్టీ మారి నీవు ఏం చేస్తావో కూడా మాకు తెలుసునని మా వాళ్లను ఏ విధంగా కాపాడుకోవాలో కూడా నాకు తెలుసునని దామచర్ల జనార్ధన్ స్పందించారు.

విచారణకు ఎప్పుడూ సిద్ధమే

- పార్టీ మారడంపై జనార్ధన్ వ్యాఖ్యలు సరికాదు
- మాజీ మంత్రి బాలినేని వెల్లడి



నాపై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ చేయాలని సీఎంను ఎప్పుడో కోరానని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వైసీపీకి రాజీనామా చేసి జనసేనలోకి వెళుతున్నానని, అయితే ఈ విషయంపై ఎమ్మెల్యే జనార్ధన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. నాపై విచారణ చేయించుకోమని ఎప్పుడో చెప్పా, నేను ఎప్పుడు ఎలాంటి తప్పు చేయలేదన్నారు. భవిష్యత్తులో కూడా చేయనని తెలిపారు. ఒంగోలులో జరుగుతున్న పరిణామాలను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒంగోలులో ఫ్లెక్సీల రగడ ముగియకముందే ఎమ్మెల్యే జనార్ధన్ మాజీ మంత్రి బాలినేని ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడంతో జిల్లాలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నెల 26న బాలినేని పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు.

– విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు

దామచర్ల ఆంజనేయులు జీవితం

స్ఫూర్తిదాయకం

- ప్రజలు ఛీకొట్టినా వైసీపీ అసత్య ప్రచారం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

స్వయం కృషితో ఎదిగిన దామచర్ల ఆంజనేయులు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు వర్ధంతి ఆదివారం తూర్పునాయుడుపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా, మెడికల్ క్యాంపుతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మొదట మల్లవరప్పాడులో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం తూర్పునాయుడు పాలెంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

– విశాలాంధ్ర, టంగుటూరు

2వ

టిడ్కో అపార్టుమెంట్లకు

మోక్షం లభించేనా!

- కూటమి ప్రభుత్వ హయాంలో అయినా పేదల సొంతింటి కల సాకారమయ్యేనా..
- ఏళ్ల తరబడి లబ్ధిదారుల ఎదురుచూపులు

విశాలాంధ్ర-రేపల్లె : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన టిడ్కో అపార్ట్‌మెంట్లు ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురి అయ్యాయి. పూర్తయిన అపార్టుమెంట్లలోకి వెళ్లేందుకు ప్రస్తుతం లబ్ధిదారులు భయపడుతున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పట్టణ పేదల కోసం నిర్మించిన టిట్కో అపార్టుమెంట్లు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 5 సంవత్సరాల నుంచి పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో టిడ్కో గృహాలు శిథిలావస్థకు చేరి, గుబురుగా పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు, అలుముకుని విష సర్పాలకు నిలయంగా ఈ ప్రాంతమంతా అంధకారంలో ఉంది. రేపల్లె మండలం అరవపల్లి పంచాయతీ శివారు గుంటూరు వారి ఎస్సీ కాలనీ సమీపంలో 11 ఎకరాలలో ఈ గృహాలను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం నిర్మాణం చేపట్టింది. 1373 మంది లబ్ధిదారులకి టిడ్కో అపార్ట్మెంట్లో ప్లాట్లు మంజూరు కాగా లబ్ధిదారుల నుంచి రూ.12,500, రూ.50 వేలు సింగిల్, డబుల్ బెడ్ రూములకు లబ్ధిదారులు నగదు చెల్లించారు. అయితే నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. పనులు నిలిచిపోవడంతో టిడ్కో అపార్ట్మెంట్లు పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరాయి. బేస్మెంట్ లెవల్లో ఉన్న అపార్ట్మెంట్ ఇనుప రాడ్లు మూడో అంతస్తుపైన ఉన్న ఇనుప సువ్వలు తుప్పు పట్టి వంగిపోయి. అంధకారంలో ఉన్న ఈ అపార్ట్మెంట్లపై ఉన్న ఇనుప సువ్వలను కొంతమంది వ్యక్తులు ఎలక్ట్రికల్ మిషన్లతో కట్ చేసుకుని లారీల్లో తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. గత కొద్ది రోజులుగా ఈ భవనాల ఇనుప సువ్వలు అపహరణకు గురి కావడం, సమీప గృహాల వారు చూసి వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలియవచ్చింది. అంతేకాకుండా టిడ్కో గృహాల ప్రాంగణాలలో త్రాగుడు, జూదం, వ్యభిచార స్థావరాలుగా మారిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు, స్పందించి రానున్న రోజులలో ఈ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రేపల్లె శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు పేదల సొంతింటి కలను నిజం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావును వివరణ కోరగా టిడ్కో అపార్ట్మెంట్‌లలో మిగిలి ఉన్న పనులను త్వరితగతన పూర్తి చేసి మార్చి 25 నాటికి టిడ్కో లబ్ధిదారులందరికీ గృహప్రవేశాలు చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని కమిషనర్ వివరించారు.

మితిమీరిన స్వేచ్ఛతో మహిళలపై చెడు ప్రభావం

జే.ఐ.హెచ్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు నూర్జహాన్

విశాలాంధ్ర-బేస్తవారిపేట : నేటి సమాజంలో మితిమీరిన స్వేచ్ఛ పేరుతో చోటు చేసుకుంటున్న అనర్థాల వల్ల మహిళలపై చెడు ప్రభావం చూపుతోందని, మంచి నడవడిక, సత్ప్రవర్తనతో కూడిన స్వేచ్ఛ సమాజానికి మంచిదని జే.ఐ.హెచ్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు నూర్జహాన్ అన్నారు. జమాఅతె ఇస్లామి హింద్, మహిళా విభాగం జాతీయస్థాయిలో "నైతికతే నిజమైన స్వేచ్ఛ" అనే నినాదంతో సెప్టెంబర్ మాసంలో దేశ వ్యాప్త ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా జె.ఐ.హెచ్, జి.ఐ.ఓ బేస్తవారిపేట మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక, ఇస్లాం పేట చిన్న మస్జిద్ ప్రాంగణంలో ఆదివారం "నైతికతే నిజమైన స్వేచ్ఛ" అనే నినాదంతో పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైతిక ప్రమాణాలతో కూడిన స్వేచ్ఛను సాధించే ఉద్దేశ్యంతో ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, ఎన్.సి.ఆర్.బి. 2022 సర్వే రిపోర్ట్ ప్రకారం భారతదేశంలో ప్రతిరోజు 90 అత్యాచార కేసులు నమోదవుతున్నాయని, యువత మద్యపానం, డ్రగ్స్ లాంటి దుర్ వ్యసనాల బారిన పడుతున్నారని, అశ్లీల కంటెంట్ ను అప్లోడ్ చేయడంలో మన ఆంధ్ర ప్రదేశ్ లోనే పది వేలకు పైగా కేసులు నమోదవడం అనేది అత్యంత ఆందోళనకు గురించేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు, చట్టాలు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ ఉద్యమంలో బాగంగా డోర్ టు డోర్ ఉద్యమ పరిచయం, కార్నర్ మీటింగ్స్ మరియు విద్యాసంస్థలలో ఉద్యమం అవగాహన కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే ఐ హెచ్ కార్యకర్తలు హబీబా, సభీహ, మున్ని, దిల్షాద్, ఆయేషా, బషీర్, షమా, జీ.ఐ.ఓ కార్యకర్తలు రేష్మ, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు రూ.15వేలు విరాళం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణంలోని పెద్ద కూరగాయల మార్కెట్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహకారంగా రూ.15వేల రూపాయలు ఎమ్మెల్యేకి అందచేశారు. ఎమ్మెల్యే వారందరిని అభినందించారు. షేక్ ఖాజా హుస్సేన్, యాసం రాముడు, షేక్ రసూల్, అనప శ్రీను, సుభాని, లక్ష్మి, సావిత్రమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట 'హెల్పింగ్ హార్ట్స్' సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురం స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమానికి నిత్యావసర వస్తువులు, ఫ్యాన్లు డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమంలోని మానసిక వికలాంగుల పిల్లలకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ఎ. రాయుడు, రాజు, రమేష్ పాల్గొన్నారు.

శిలాఫలకం ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-పామూరు : ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభమునకు సోమవారం మండల కేంద్రమైన పామూరు పట్టణానికి విద్యుత్ శాఖ మంత్రిమంత్రి గొట్టిపాటి రవి కుమార్, కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి రానున్నారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద శిలాఫలకము ఏర్పాట్లను ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, మెంటా నరసింహారావు, పోక వినోద్ లు ఆదివారం సాయంత్రం పరిశీలించారు.

నేడు 'మంచి ప్రభుత్వం' విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని అనుముల వీడు గ్రామంలో నేడు నిర్వహించబోయే మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎండిఓ వెంకట్రామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వ మూడు నెలల పాలనలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని ఈ కార్యక్రమం ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యఅతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి హాజరవుతారని కాబట్టి మండల నాయకులు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన తెలిపారు.

దామచర్ల ఆంజనేయులు జీవితం స్ఫూర్తిదాయకం

- ప్రజలు ఛీకొట్టినా వైసీపీ అసత్య ప్రచారం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర - టంగుటూరు : స్వయం కృషితో ఎదిగిన దామచర్ల ఆంజనేయులు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు వర్ధంతి ఆదివారం తూర్పునాయుడుపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా, మెడికల్ క్యాంపుతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మొదట మల్లవరప్పాడులో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయలు విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం తూర్పునాయుడు పాలెంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సంస్మరణ సభకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి దామచర్ల సత్య అధ్యక్షత వహించారు. మంత్రి డోలా మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయం కృషితో సర్పంచ్ స్థాయి నుంచి మంత్రి స్థాయికి ఎదిగి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఆయన నీతి, నిజాయితీ నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు.

రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ. 4 వేలకు పెంచాం, 16 వేల పోస్టులతో మెగా డీఎస్సి నోటిఫికేషన్ ఇచ్చాం. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేస్తాం. సూపర్ సిక్స్ హామీలు కూడా త్వరలోనే అమలు చేస్తాం. కొండపి నియోజకవర్గం తూర్పు నాయుడుపాలెంలో ఈ వంద రోజుల్లోనే సీసీ రోడ్ల నిర్మాణం, సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాం. పేద ప్రజలపై భారం లేకుండా సోలార్ విద్యుత్ అందిస్తామన్నారు. తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని సైతం వైసీపీ నేతలు కల్తీ చేశారని, తప్పులు చేసి బుకాయించటం వైసీపీ నేతలకే చెల్లిందన్నారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రస్తుత యువత దామచర్ల ఆంజనేయులు నందమూరి తారకరామారావును ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. తల్లిదండ్రులు మాకు ఏమి ఇచ్చారు అని అనుకోకుండా వారి ఇరువురు వారి స్వయంకృషితోనే వ్యవసాయ రంగం అయితేనేమి రాజకీయ రంగం అయితేనేమి సినిమా రంగం అయితేనేమి అన్ని రంగాలలో రాణించారన్నారు. ఐదవ తరగతి వరకు చదువుకున్న వ్యక్తి రెండుసార్లు మంత్రిగా చేసి కొండేపి నియోజకవర్గ ప్రజల్లో నేటికీ చిర స్మరణీయుడని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి అనగానే మా పెదనాన్న జ్ఞప్తికి వస్తుంటాడని అన్నారు. వారిరువురూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్యేలుగా మంత్రులుగా చేశారని గుర్తు చేశారు. దామచర్ల ఆంజనేయులు రాజకీయ వారసత్వాన్ని విలువలతో కూడిన రాజకీయాన్ని వారు వారసులు కొనసాగించడం ఆదర్శప్రాయమని అన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో దామచర్ల సత్యా ను మంచి పదవులలో కొండేపి నియోజకవర్గ ప్రజలు చూడబోతున్నారని తెలిపారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దామచర్ల కుటుంబంతో మాగుంట కుటుంబానికి గత 40 సంవత్సరాలుగా అనుబంధం దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు దామచర్ల సత్య దామచర్ల జనార్ధన్ వారి గ్రామంలో మెగా వైద్య శిబిరం జాబ్ మేళా రక్తదాన శిబిరం అన్నదానం వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, ఇంటూరి నాగేశ్వరరావు, ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ , డా. గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యేలు దివి. శివరాం, నారపుశెట్టి పాపారావు, పోతుల రామారావు, టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామని విజయ్ కుమార్, టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, కొండపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌ను వ్యతిరేకిస్తూ బహిరంగ సభ

విశాలాంధ్ర-ఒంగోలు : సుప్రీం కోర్టు ఏడుగురు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, క్రిమిలేయర్ తీర్పును పున: పరిశీలించాలని, ఈ తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేయాలని మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకట రావు డిమాండ్ చేశారు. ఒంగోలులోని అంబేడ్కర్ ఆడిటోరియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వర్గీకరణ, క్రిమి లేయర్ వ్యతిరేక సభలో ఆయన ప్రసంగించారు. దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు చప్పిడి వెంగల రావు అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో మల్లెల వెంకట రావు కీలక ఉపన్యాసం చేశారు. రాష్ట్రంలో టిడిపి వైఎస్సార్సీపీ. జన సేన, బీజేపీ, కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల వైఖరిని ఆయన ఖండించారు. రిజర్వేషన్ల కు తూట్లు పొడిచే విధంగా ఉన్న ఈ తీర్పును ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార తెలుగు దేశం పార్టీ లోని మాల ఎమ్మెల్యేలు, ఎంపిలు, చంద్రబాబు నాయుడుకు వివరించి ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను అపి మాలల సత్తా చూపించాలని అని సూచించారు. రిజర్వేషన్ల ను కాపాడుకోవడం కోసం ఆర్టికల్ 35 కు , ఆర్టికల్ 341 కు క్లాజ్ 3 చేర్చి ప్రభుత్వాలు న్యాయస్థానాలు జోక్యం చేసుకోకుండా వుండేలా రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్చాలి అని డిమాండ్ చేశారు. డిసెంబర్ 14 న గుంటూరు లో నిర్వహించ తలపెట్టిన మాలల రణ గర్జన లో లక్షలాదిగా పాల్గొని మాలల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన పిలుపుని ఇచ్చారు. హైదరాబాద్ ఉర్దూ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి. వి. రత్నాకర్ ప్రసంగిస్తూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగ ఎంతో చారిత్రక మైనది అని, అంబేడ్కర్ ఇజం బౌద్ధం ద్వారా వచ్చిన ఫిలాసఫీ నీ అందిపుచ్చుకున్న మాలలు 9 రాష్ట్రాల్లో గణనీయమైన సంఖ్యలో వున్నారని, అదే క్రమంలో రాజ్యాంగలో అంబేడ్కర్ కల్పించిన రిజర్వేషన్లను తలగించే కుట్రలో భాగంగానే క్రిమిలేయార్ ను తీసుకు రావడం, వర్గీకరణ తీర్పు తీసుకోవడం జరిగింది, ఈ న్యాయ మూర్తులలో దళితులను కలపడం ఒక కుట్రగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేతలు మాల మహానాడు అధ్యక్షుల దాసరి శివాజీ, జై భీం పీపుల్స్ పార్టీ అంబటి కొండల రాయుడు,. మాల ఉద్యోగుల సంఘం నాయకులు టీ అశోక్, గోపి, దళిత పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్ర, హై జనం పార్టీ నేత చప్పిడి రవి శంకర్, దండెల కృష్ణ, నూకతోటి బాబు రావు, చప్పిడి కోటేశ్వర రావు, మాల మహానాడు అంజయ్య, తదితరలున్నారు.

జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ఈ సభకు హాజరయ్యారు

మీటింగు ప్రారంభం అయిన కొద్ది సేపటికి వర్షం పడటంతో వెంటనే వేదిక ను అంబేడ్కర్ భవన్ కు మర్చడమైనది. నెల్లూరు బస్టాండులోని అంబేడ్కర్ ఆడిటోరియం ప్రాంగణం కు వచ్చిన వేలాది మంది అంబేత్కర్ భవన్‌కు చేరుకొని సభను కొనసాగించారు.

ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహిద్దాం

దేవలూటి శంకర్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరనారి తెలంగాణ తల్లి సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు ఆదర్శంగా తీసుకోవాలి. ఈ నెల 26వ తేదీ గురువారం రోజున తెలంగాణ సయుధ పోరాట ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్టాలలోని అన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రజక కులస్తులు, రజక విద్యా సేవా సంక్షేమ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ తరుపున డి శంకర్ తెలిపారు.

రక్తదాతలు ప్రాణదాతలు

విశాలాంధ్ర-పామూరు : ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తం ఇచ్చి ఆదుకున్నవారు ప్రాణదాతలని మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో యస్.యస్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరాన్ని యారవ శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న యువత ఎన్నిసార్లు అయినా రక్తం దానం చేయవచ్చు అన్నారు. ఎస్ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, పోక వినోద్, కావేరి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ ఈశ్వర ప్రసాద్ వర్ధంతి

విశాలాంధ్ర-ఒంగోలు :
శర్మ కళాశాల మాజి అధ్యాపకులు కీర్తి శేషులు ఎన్ఎస్ ఈశ్వర ప్రసాద్ 13వ వర్ధంతిని పురస్కరించుకుని పూర్వ విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం స్థానిక సీతారామపురంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు సమర్పించారు. విగ్రహం పరిసరాలను అభివృద్ధి పరచాలని నిర్ణయించారు. విగ్రహ కమిటీ కోశాధి కారిగా వి.దిలీప్ కుమార్‌ను ఎన్నుకున్నారు. విగ్రహ కమిటీ అధ్యక్ష కార్య దర్శులు చెల్లి ప్రసాద్, చక్రపాణి, ఆయన తనయుడు శ్రీనివాస ప్రసాద్ పూర్వ విద్యార్థులు వి.దిలీప్ కుమార్, కళ్యాణ్, భక్త వత్సలం, ఎం.పిచ్చయ్య, పోలయ్య, శేషగిరి పాల్గొన్నారు.

టీడీపీ కూటమి వందరోజుల పాలన భేష్

దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-ముండ్లమూరు :
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో వందరోజుల టిడిపి కూటమి పరిపాలన ప్రజ లు శభాష్ అన్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ అన్నారు. మండలంలోని కె ల్లంపల్లి గ్రామంలో ఆదివారం ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి ఎంవి రమణ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా గొట్టి పాటి లక్ష్మీ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో భాగంగా వృద్ధులు, వితంతువు లకు మూడు వేల రూపాయలను 4000 వేలు, వికలాంగులకు 4000 నుండి 6000 కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంకంటే భిన్నంగా ఓటవ తేదీకి ముందు రోజే పింఛన్లు పంపిణీ చేయడం దేశ చరిత్రలో చంద్రబాబుకే దక్కిందన్నారు. అలాంటి నాయకుని ఆశయ సాధనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న టిడిపి కూటమి ప్రభుత్వానికి మనమందరం అండగా నిలవాలన్నారు. రానున్న రోజులలో సూపర్ సిక్స్ హామీలు ధ్యేయంగా మన ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కుల మత రాజకీయాలకు అతీతంగా పేదలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వాన్ని అభినందించదగ్గ విషయం అన్నారు. కెల్లంపల్లి పంచాయతీలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకు వెళ్ళగా స్టేజి పై నుండి అధికారులకు ఫోన్ చేసి తాగునీటి పరిష్కారం తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఎక్కువగా ఉందని రైతుల దృష్టికి తీసుకు వెళ్లారు. సాగర్ జలాలను దిగువ భూములకు అందేలా చూడాలని రైతులు కోరారు. ముందుగా వంద రోజుల ప్రభుత్వ పాలనపై కరపత్రాలను గోడలకు అంటించారు. అనంతరం ఈదర గ్రామంలో కొలువైన శ్రీ అష్టపద్మాల అంకమ్మ తల్లి దేవస్థానం శరన్న శరన్నవ రాత్రి మహోత్సవ వేడుకలు పోస్టర్ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు. మాజీ మండల అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు కుంటా యోగేశ్వరమ్మ, ఎంపీడీవో ఆర్ జనార్ధన్, ఎంఈఓ కే వెంకటేశ్వర్లు, ఈ ఓ ఆర్ డి శ్రీదేవి, పి ఆర్ ఏ ఈ ఎం వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ సిహెచ్ హనుమంతరావు, ఏపిఎం ఎం హనుమంతరావు, ఏవో మహమ్మద్ ఫరూక్, ఎంఈఓ కే వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సమీలా బేగం, వీఆర్వో ఎం పెద్దన్న, నిడమానూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్‌కు సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేయాలి

ఏపీ ఎమ్ఎస్ ఎస్టీయూ డిమాండ్

విశాలాంధ్ర-దర్శి : ఏపీ ఎంఎస్ ఎస్టియు జిల్లా కార్యవర్గ సమావేశం ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు కె.పూర్ణచంద్రరావు అధ్యక్షతన మోడల్ స్కూల్ దర్శిలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏపీ ఎంఎస్ ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పి మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మునిరత్నం, ఈ రమేష్ బాబు, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు వి హరి మరియు జిల్లా ఎస్టియు అధ్యక్షుడు కె.ఎర్రయ్య హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ రమేష్ బాబు మాట్లాడుతూ చనిపోయిన 21 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టి వారిని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మునిరత్నం మాట్లాడుతూ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా ఏపీఎంఎస్ ఎస్టియు జిల్లా అధ్యక్షులుగా పసుపులేటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా జనరల్ సెక్రెటరీగా కె.ఏడుకొండలు ఎన్నికయ్యారు. జిల్లా ట్రెజరర్ గా పాండురంగస్వామి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కె.ఎర్రయ్య వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీ జిటి తెలుగు పోస్టును పీజీటీ తెలుగుగా అప్గ్రేడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసిన ప్రభుత్వం ఎన్డీయే

విశాలాంధ్ర-బేస్తవారిపేట : గత వైసీపీ భూకబ్జా పాలకులు అమలు చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసి రైతులకు మంచి చేసింది ఎన్డీయే ప్రభుత్వం మాత్రమే అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా 3వ రోజు బేస్తవారిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారమే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయటం జరిగిందని, అదే విధంగా పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్ లను ప్రారంభించటం జరిగిందని తెలిపారు. నాడు వైసీపీ పాలకులు గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తే, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి వాటికీ ప్రాణం పోశారన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు విడుదల అయిన నిధుల్లో బేస్తవారి పేట మండల అభివృద్ధికి రూ. 2.50 కోట్లు, స్థానిక పంచాయతీకి రూ. 93 లక్షల నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వమ ని, అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గృహాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలను అందించే జవాబుదారీ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి. పార్వతీ, తహశీల్దార్ ఎ. జితేంద్ర కుమార్, స్థానిక సర్పంచ్ తండ్రి బుద్దుల ప్రేమానంద్, ఎంపీటీసీ ఖాజావలి, మండల పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహా, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సై మాధవరావును కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హెచ్‌ఎం పాడు మండల పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్సై కె.మాధవరావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ మర్యాద పూర్వకంగా కలసి ఎస్సై మాధవరావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, దీవిరెడ్డి రఘునాథ్ కాశిరెడ్డి, ఆర్.టి.ఆర్,చావలి వెంకటేశ్వర్లు, గాయం రామిరెడ్డి,కందుల వెంకట సుబ్బారెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,కోటపాటి శేషయ్య,మాజీ విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,సర్పంచ్ కూడలి దశరథ అరుణా, కూడలి రోశయ్య,గాయం కృష్ణారెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి,బాల నారాయణ యాదవ్,పెంచికల రామకృష్ణ, బలసాని కోటయ్య, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

కొండముచ్చు, కుక్క స్నేహభావం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లల చెరువులో ఆదివారం సాయంత్రం బీసీ కాలనీకి వెళ్లే దారిలో కుక్క, కొండముచ్చు. స్నేహభావంతో దాదాపు గంటపాటు ఆటలాడు కుంటూ రోడ్డు మీద చూపరులకు ఆనందం కలిగించాయి. మండలంలోని గంగవరం నుండి రోజు పుల్ల చెరువుకు షికారుకు వచ్చిన కొండముచ్చు కుక్కతో ఆడుకుంటూ కనిపించింది. రెండు విభేదమైన మూగజీవులు. రోడ్డుమీద ఆడుకోవడం కనిపించేసరికి సంతోషం వ్యక్తం చేశారు. చూసేవారందరూ కూడాను, అన్ని తెలిసిన మనిషి మధ్య శిక్షణ విలువలు లేకుండా ఉన్నారు. కానీ మూగజీవులును చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇది మంచి ప్రభుత్వం

ఒంగోలు పార్లమెంట్ యువనేత రజ్జబ్ బాషా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి నేటికి వంద రోజులు అయిన సందర్భంగా ఈ వంద రోజుల పాలనను వివరిస్తూ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ తెలుగుయువత ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల పాలనలో రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్రీ ఇసుక, విజయవాడ వరదలకు ఎటువంటి ప్రాణనష్టం లేకుండా ప్రజలను ఆదుకోవడం మరియు వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి నాలుగు వేల రూపాయలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అందుకే ఇది మంచి ప్రభుత్వం అని వివరిస్తూ ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ మహేష్, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు షేక్ ఖలీల్, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

జాబ్ ఓరియంటెడ్ కోచింగ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ నందు జాబ్ ఓరియంటెడ్ కోచింగ్ సెంటర్‌ను మండల విద్యాశాఖ అధికారి జగన్నాథం ప్రసాదరావు ప్రారంభించారు. కోచింగ్ సెంటర్ నందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు చదువుతూనే ఉద్యోగం అనే ధ్యేయంతో స్పోకెన్ ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్, అర్థమెటిక్, మెంటల్ ఎబిలిటీ తదితర అంశాలపై ప్రతిరోజు ప్రత్యేకంగా శిక్ష ఇవ్వడం జరుగుతుంది. సదుద్దేశంతో ప్రారంభించబడిన కోచింగ్ సెంటర్‌ను విద్యార్థులు ఉపయోగించుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగం పొందవచ్చు అని ఎంఈఓ అన్నారు. ఈ ఆలోచన చేసిన ఉపాధ్యాయులను వారు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగినేని తిరుపతయ్య, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మూరం మస్తాన్ రెడ్డి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పోలేరమ్మకి పొంగళ్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టులో ఆదివారం పోలేరమ్మ తల్లికి గ్రామస్తులు ఘనంగా ఉత్సవం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు డప్పు వాయిద్యాలతో గ్రామం నుంచి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని, వర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు సుఖసంతానాలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కుకొని పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో బోనాలతో తరలివెళ్లి పోలేరమ్మకుపొంగల్ పెట్టి నైవేద్యాలు సమర్పించారు.

పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం

హౌసింగ్ ఈఈ వారణాసి దాసరథిశర్మ

విశాలాంధ్ర-మార్కాపురం : నిరుపేదలకు గృహాలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా వచ్చే డిసెంబర్ నాటికి మార్కాపురం డివిజన్‌లో 7599 గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామని హౌసింగ్ ఈఈ వారణాసి దాసరథిశర్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత నెలలో అమరావతిలో గృహనిర్మాణశాఖకు సంబంధించి నిర్వహించిన రాష్ట్ర సమావేశంలో కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారని, గతంలో నిర్మాణం చేసుకొని మధ్యలో ఆగిపోయిన బిల్లులు చెల్లించడంతో పాటు ఈ ప్రభుత్వంలో కొత్తగా ఇంటి స్థలం మంజూరు చేసిన వారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.4 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారని తెలిపారు. డివిజన్లో నివాస గృహాల నిర్మాణం కలగనున్న పరిస్థితి, లబ్ధిదారులకు కలగనున్న ప్రయోజనాలపై మాట్లాడారు.

నిర్మాణాలకు కృషి :

డివిజన్లో మొత్తం 19,446 గృహాలు ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 7109 గృహాలు పూర్తయి లబ్ధిదారులు చేరారు. 7599 ఇంటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యం. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి లబ్ధిదారులను చైతన్యం చేయడంతో పాటు వారికి సకాలంలో చెల్లించి బిల్లులు గృహాలను పూర్తి చేయిస్తాం. ఈ గృహాలకు మాత్రం 1.80 లక్షలు ప్రభుత్వం చెల్లించనుంది.

జాప్యం చేయకుండా :

డివిజన్లో 4737 గృహాలు అసలు ప్రారంభించలేదు. వీరిని ఇంటి నిర్మాణాలు చేయించడానికి ప్రోత్సహించి త్వరగతిన నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాను. లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఇసుక, ఇనుము, సిమెంట్ సకాలంలో అందిస్తాం.. బిల్లులు సత్వరమే చెల్లిస్తాం. ప్రజలు కూడా జాప్యం చేయకుండా సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయడానికి ముందుకు వచ్చి ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలి.

కొత్తగా నిర్మాణం చేసుకునే వారికి.. రూ.4 లక్షలు :

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు కొత్తగా ఎంపిక చేసే లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తాం కొత్తగా ఇంటిని నిర్మాణం చేసుకునేవారికి సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకునే వారికి ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద రూ.4 లక్షలు ఇవ్వనుంది. ఉపాధిహామీ కింద వ్యక్తిగత మరుగుదొడ్డి 'నిర్మాణానికి అదనంగా మరో రూ.30 వేలు మంజూరు చేయనున్నారు.

రూ.16 కోట్లకు మోక్షం :

తెదేపా ప్రభుత్వ హయంలో 2014-2019 మధ్యలో మార్కాపురం డివిజన్లో 9904 గృహాలు మంజూరు కాగా, 3306 గృహాలను లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారు. 6598 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అప్పట్లో ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. క్రమంలో చెల్లించుకుంటూ వచ్చారు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ నిర్మాణాలకు మధ్యలోనే నిలిచిపోయాయి. బిల్లులు ఆపేశారు. డివిజన్లో రూ.16.47 కోట్లు బిల్లులు లబ్ధిదారులకు చెల్లించాల్సి ఉంది. వీటిల్లో మార్కాపురం, తర్లుపాడు మండలాల్లో రూ.18 కోట్లు, యర్రగొండపాలె నియోజకవర్గంలో రూ.7.55 కోట్లు, గిద్దలూరులో రూ.7.10 కోట్లు నిధులు పెండింగ్లో ఉన్నాయి. అత్యధికంగా త్రిపురాంతకం మండలంలో లబ్ధిదారులకు రూ.2.01 కోట్లు, అత్యల్పంగా కంభం మండలంలో రూ.75 లక్షలు పెండింగ్లో ఉన్నాయి. ఈ నిధులను త్వరలోనే ప్రభుత్వం విడుదల చేయనుంది.

ఉపాధ్యాయుల చేతుల్లోనే భావి భారత పౌరులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సమాజానికి అవసరమైన భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఒక ఉపాధ్యాయులకే ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి జగన్నాథం ప్రసాద్‌రావు అన్నారు. అలాంటి వృత్తిలో ఉంటూ అహర్నిశలు విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తూ, పాఠ్యపుస్తక రచయితగా విషయ నిపుణుడిగా విద్యారంగంలో ప్రత్యేక ముద్ర వేసి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి గా అవార్డు పొంది సెప్టెంబర్ 5వ తేదీ జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి వారి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న పాఠశాల ఉపాధ్యాయుడు నారిశెట్టి వెంకటరామయ్య, రోటరీ క్లబ్ జిల్లా శాఖ ఒంగోలు వారి ఆధ్వర్యంలో" జిల్లా స్థాయి" నేషన్ బిల్డర్ అవార్డు " గ్రహీత కొట్టె రవీంద్రనాథ్ లను కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఉపాధ్యాయ సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ పాల్గొని ప్రసంగిస్తూ సమాజంలో ఉపాధ్యాయులకున్న గౌరవం ఏ వృత్తిలో ఎవరికి లేదన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని కష్టపడి పని చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అవార్డు గ్రహీతలు నూటికి నూరు శాతం అర్హత కలిగిన వారన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగినేని తిరుపతయ్య అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అవార్డు గ్రహీతలను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

ముగిసిన వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలోని రాఘవేంద్ర కాలనీ వాసులు ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక విగ్రహానికి ఆదివారం నాడు అత్యంత వైభవంగా నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. గత దశాబ్ద కాలం నుండి గ్రామంలోని రాఘవేంద్ర కాలనీ వాసులందరూ ఐక్యమత్యంగా కలిసి వినాయక చవితి పండుగ వేడుకలు జరుపుతున్నారు. గత 15 రోజుల నుండి స్వామివారికి విశిష్ట పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. శనివారం జరిపిన లడ్డు వేలం పాటలో స్వామివారి లడ్డు 16 వేలకు పాడినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు భక్తులకు పంచి స్వామివారిని నిమజ్జన కార్యక్రమానికి బయలుదేరారు. పురవీధుల ఊరే గింపులో చిన్నారులు యువత గాన పాటలతో నృత్యాలతో ఉగ్రూతలూగి అలరించారు. నిమర్జనానికి పెదగంజాం గ్రామం పల్లెపాలెం సముద్ర తీరానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేడు మంత్రి గొట్టిపాటి పామూరు రాక

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలు సోమవారం మండల కేంద్రమైన పామూరు పట్టణానికి రానున్నారని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలో ఐదు కోట్ల రూపాయలతో జరుగు అభివృద్ధి పనులకు ఆర్టీసీ డిపో వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకమును ప్రారంభించుటకు హాజరవుతున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఎన్‌డిపి కూటమి నాయకులు కార్య కర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వాడు వెంకటేశ్వర్లు కోరుచున్నారు.

ఎస్సైని సన్మానించిన ఆర్యవైశ్య ప్రముఖులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు నాయక్‌ను ఆదివారం ఆర్యవైశ్య ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా కౌన్సిలర్ తుమ్మలపెంట వెంకటరమణ ఎస్సైని పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు తుమ్మలపెంట రామ్ నారాయణ, కోశాధికారి ప్రవీణ్, రమేష్‌లు పాల్గొన్నారు.

వరద నీటితో పంట పొలాలకు అపార నష్టం

-వంతెనలు,కల్వర్టులు ఏర్పాటు లోపభూయిష్టం

-రహదారి నిర్మాణంపై ఎమ్మెల్యే ఏలూరికి రైతుల వినతి

విశాలాంధ్ర-పర్చూరు: ఒడరేవు-పిడుగురాళ్ళ జాతీయ రహదారి నిర్మాణం జరుగు తుండ గా... వాగులు వద్ద వంతెనల నిర్మాణం లోపభూయిష్టంగా ఉందని మండలంలోని తిమ్మరాజుపాలెం వద్ద నిర్మిస్తున్న వంతెన వద్ద రైతులు ఆదివారం అందోళన వ్యక్తం చేశారు. వరద నీరు ప్రవహించుటకు సౌకర్యవంతంగా లేకుండ వంతెనలు, కల్వర్టులు నిర్మాణం జరుగుతుందని, దీంతో రైతులకు అపారనష్టం వాటిల్లుతుందని రైతులు అందోళన వ్యక్తంచేశారు. పర్చూరు నుండి అన్నంబోట్లవారిపాలెం వరకు 10 కిలోమీటర్ల మేర రహదారి నిర్మా ణంతో పర్చూరు, తిమ్మరాజుపాలెం, చెన్నుబోట్లవారిపాలెం, గర్నెపూడి, గోరంట్లవారిపాలెం, శ్యామల వారిపాలెం, అన్నంబోట్లవారిపాలెం గ్రామాల వైపు నుండి వరద నీరు పారుదల లేకుండ వంతెనలు, కల్వ ర్టులు నిర్మాణం జరిగితే పంటలు నీటి మునిగి రైతులు నష్టపోతారని రైతులు అవేదన వ్యక్తంచేశారు. రహదారి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించిన తర్వాత రహదారి నిర్మాణం చేపట్టాలని రైతులు ఎమ్మెల్యే ఏలూరికి తెలిపారు. రహదారి అధి కారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఏలూరి తెలిపారు. రైతులు గోరంట్ల రామకృష్ణ, చెన్నుపాటి కృష్ణకిషోర్, గోరంట్ల రామాంజనేయులు, ఆలోకం రమేష్‌బాబు, సింగి శ్రీనివాసరావు, దొడ్డి మస్తాన్‌రావు, మానం సాంబ శివరావు, తన్నీరు శివరామప్రసాద్ ఉన్నారు.

వరద బాధితులకు రూ.2.5 లక్షల విరాళం

విశాలాంధ్ర-పర్చూరు: వరద బాధితుల కోసం మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, రామ కృష్ణ దంపతులు రూ.2.50 లక్షల చెక్కును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరా వుకు పర్చూరులో అందించారు. వారితో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-చీరాల రూరల్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొడుగుల గంగరాజు అన్నారు. చీరాల మండలంలోని సాల్మన్ సెంటర్ పంచాయితీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్‌లు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు కార్యక్రమాలను అమలు చేసి ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని మన్ననలు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గండ్లకు మరమ్మతులు

విశాలాంధ్ర-పర్చూరు : మిచాంగ్ తుఫాన్ కారణంగా రామానాయుడు వారధి సమీపంలోని వాగుకు గండ్లు పడ్డాయి. గండ్లు బాగు చేయకపోతే రానున్న రోజుల్లో ముప్పు తప్పదని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి కారంచేడు గ్రామస్తులు తీసుకునివెళ్లారు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెంటనే వారిది సమీపంలోని జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లకు మరమ్మత్తులు చేయాలని సూచించడంతో వారు పనులను మొదలుపెట్టి గండ్లను బాగు చేయు కార్యక్రమం చేపట్టారు. పోతిని ఉదయ్, రావూరు సుబ్బారావు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.

వైభవంగా గణనాధుని ఊరేగింపు

విశాలాంధ్ర-చీరాల రూరల్ : చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయితీలో భట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడు పదిహేను రోజులుగా పూజలందుకొని 16వ రోజు నిమజ్జనానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా యువత నిర్వహించిన ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. వేడుకలలో డిస్కో లైట్లు, స్మోక్ ఎఫెక్ట్, భారీ డీజే ఏర్పాట్లు ప్రజలను సంభ్రమాశ్చర్యాల్లో మునిగేలా చేశాయి. ఎక్కువ రోజులు పూజలు అందుకుని నిమజ్జనానికి తరలుతున్న గణనాథుని ఊరేగింపు చూడటానికి ప్రజలు, భక్తులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున తరలివచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువైన గణనాథుడు చివరిసారిగా దర్శనం ఇచ్చి గంగమ్మ ఒడికి చేరడానికి ఊరేగింపుగా తరలివెళ్లాడు.

పాఠశాలల స్వీపర్ల సమస్యలపై ధర్నా

విశాలాంధ్ర చీరాల:ప్రభుత్వ పాఠశాలలో బాత్రూమ్లు, శుభ్రంగా ఉంచి పిల్లలకు అంటువ్యాదులు వ్యాపించకుండా పరిసరాలు శు భ్రంగా ఉంచేందుకు స్వీపర్స్ గా పలువురు గ్రామీణా మహిళలను ప్రభుత్వం నియమించింది కానీ జీతభత్యాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. ఆదివారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూని యన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు స్వీపర్లకు వేతనంగా ఎంపిపి పాఠశాలలో రూ.2000,అప్పర్ ప్రైమరీలో రూ.2.500, హై స్కూల్లో రూ.4000 ఇచ్చే వారని దీనిలో మొదట రెండు నెలల జీతం ఎస్ హెచ్ జి ద్వార ఇచ్చి తరువాత 30 నెలల జీతం ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిందని అన్నారు. పెండింగ్ వేతనాలకై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేసిన తరువాత 18 నెలల వేతనం చెల్లించి మిగతా 12 నెలల వేతనం గురించి ఇప్పటి వరకు ప్రభుత్వం మారు మాట మాట్లడలేదని అన్నారు. ఏఐటియుసి పోరాట ఫలితంగా వేతనం ఆరు వేలు, క్లీనింగ్ కిట్స్ ప్రభుత్వం ఇచ్చేలా చేశామని అన్నారు. ప్రభుత్వం 'ఆయాల'ని పేరు మార్చి వెట్టి చాకిరి చేస్తుందని,ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య పనులు,మలమూత్ర, విసర్జన చేస్తే,రోడ్లుశు భ్రపరిచే కార్మికులను ఆయాలుగా కాకుండా స్కావెంజర్స్ / స్వీపర్స్ గుర్తించి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల అమ్మఒడి నుండి కాకుండా ప్రభుత్వం టాయిలెట్ మేయింటినెన్స్ కి బడ్జెట్ కేటాయింపులు చెయ్యాలని,అయలపై రాజకీయా వేధింపులు ఆపాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీమ్ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కనీస వేతనం అయలకు రూ.26000 ఇవ్వాలని అన్నారు.. ఏఐటీయూసీ పిలుపు మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్, ఆయాల పెండింగ్ వేతనాల సమస్యలపై 25 వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను ప్రభుత్వ పాఠశాలల అయాలందరు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గోపతోటి సుజాత, చీరాల కన్వీనర్ జొన్నాదుల భారతి, చీరాల ఏఐటీయూసీ కార్యదర్శి బాసి పైదయ్య, పాఠశాలల అయాలు తదితరులు పాల్గొన్నారు.

సుందరరామిరెడ్డి సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-చీరాల : హాకీ క్రీడకు వ్యాయామ ఉపాధ్యాయులు సుందరరామిరెడ్డి చేసిన సేవలు ఎనలేనివని ఆంధ్రప్రదేశ్ హాకీ ఫెడరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం గోలి సదాశివరావు కళ్యాణ మండపంలో ఇటీవల పదవీ విరమణ చేసిన వ్యాయామ ఉపా ధ్యాయులు అల్ల సుందరరామిరెడ్డి సన్మాన సభకు నిరంజన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు ప్రకాశం జిల్లాలో హాకీ క్రీడలో జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేసిన ఘనత సుందరరామిరెడ్డికి ఉందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు వై. శీనయ్య మాట్లాడుతూ వేసవి హాకీ శిక్షణ శిబిరాలు నిర్వహించడంలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. సుందరరామిరెడ్డి, పద్మావతి దంపతులని వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఘనంగా సన్మా నించారు. సుందరరామిరెడ్డి శిష్యులు, కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవ రాజు, వెంకటేశ్వరరావు, కృష్ణ మోహన్, రామారావు, వెలుగొండ రెడ్డి, వీరాంజ నేయులు, ఏడుకొండలు, పవనిభాను చంద్రమూర్తి, ప్రకాష్, ధనలు పాల్గొన్నారు.

వార్డుల్లో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర - రేపల్లె. : రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఏర్పడి నూరు రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్నంలోని ఎనిమిది తొమ్మిది పది వార్డుల సచివాలయాల పరిధిలో ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. స్థానిక ఓపెన్ థియేటర్ దగ్గర గల సచివాలయం నందు జరిగిన ఈ కార్యక్ర మంలో కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఈ వంద రోజుల్లో చేపట్టి ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. యూనిట్ ఇంచార్జ్ టిడిపి నాయకులు దాసరి అమర్నాథ్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలు ప్రకృతి వైపరీత్యాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు విజయవాడలో పది రోజులు పాటు ఉండి ప్రజాజీవనం చక్కబడే వరకు సహాయ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. మంచి ప్రభుత్వానికి మనం అందరూ సహకరించి రానున్న రోజుల్లో ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు అందుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అమర్నాథ్ అన్నారు. ఈ 100 రోజుల్లోనే పెన్షన్ల పెంపు, మెగా డీఎస్సీ పై సంతకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రములో అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందు తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అమర్నాథ్ అన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు, స్టిక్కర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి అమర్నాథ్, కెవి కృష్ణారావు, సుగ్గుల సుదర్శనం, మున్సిపల్ ఆర్ ఐ యార్లగడ్డ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల మధ్య ఉద్రిక్తలు సృష్టించడం మానుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

విశాలాంధ్ర-దర్శి : దరిశి నియోజక వర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, వైసిపి పార్టీలు పోటీపడి ప్రజల మధ్య ఉద్రిక్తలు సృష్టించడం మానుకోవాలని, నిధులు తెచ్చి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి దరిశి అభివృద్ధికి కృషి చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు కోరారు. ఆదివారం దరిశి సుందరయ్య భవనంలో జరిగిన చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాటాడుతూ ఇటీవల దరిశి ఉద్రిక్తంగా మారిపోయిందని , ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దరిశి ప్రాంతంలో 35 వేల ఎకరాలలో వరిపంట సాగు జరుగుతుందని, సాగర్ పూర్తిగా నిండిపోయి సముద్రం పాలౌతున్నా ప్రభుత్వం ఇప్పటికి కూడా అధికారికంగా ప్రకాశం జిల్లాకి వరిపంటకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇస్తామని ప్రకటించక పోవడం అన్యాయం అని ఆవేదన చెందారు. నిత్యావసర సరుకులు, కూరగాయలు, ఉల్లిపాయలు, వంటనూనె తదితర ధరలు ఇటీవల బాగా పెరిగిపోయాయని అన్నారు. దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద మద్దత్తుతో గెలిపించారని దరిశి పట్టణానికి ప్రత్యేక మంచినీటి స్కీం తెచ్చి ఇంటి, ఇంటికి కుళాయి కలెక్షన్స్ ఇవ్వాలని, దొనకొండని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని దరిశిని అభివృద్ధి చేసే వారికి సిపియం సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. సిపిఎం శాఖ మహాసభలు గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున నియోజక వర్గంలో జరపాలని ఈ సమావేశం తీర్మానం చేసింది. సిపియం దొనకొండ, కురిచేడు, దరిశి, ముళ్ళమూరు నాయకులు ఉప్పు నారాయణ, కె.వి పిచ్చయ్య, కుందుర్తి అనిల్, ఆంజనేయులు, ఈమని నాగేశ్వరరావు, కర్నా హనుమయ్య, కాలే భాషా పాల్గొన్నారు.

తర్లుపాడులో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామ పురవీధులలోరాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు అందించిన మంచి కార్యక్రమాలు అయినా అన్న క్యాంటీన్లు, డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు , నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, పింఛన్ పెంపు లబ్ధిదారులకు ఇవ్వడం, ప్రతినెల 1వ తేదీకి ఉద్యోగస్తులకు జీతాలు చెల్లించడం. విజయవాడ వరద బాధితులకు పది రోజులు పాటు నిద్రాహారాలు లేకుండా, వయసుతో నిమిత్తం లేకుండా నగ రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దిన సీఎం చంద్రబాబు ప్రభుత్వం చాలా బాగుంది అంటూ ప్రజల నుండి అభినందాలు వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కే కాశీశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది బి రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, గోవింద్ భాష, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు వెలిగండ్లకు మంత్రి రాక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని వెలిగండ్లలో అభివృద్ధి పనులు శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్ షెల్టర్, సచివాలయం, ఆర్ బి కే ,నాగిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆస్పటల్ భవన నిర్మాణం సముదాయాన్ని ప్రారంభోత్సవానికి సోమవారం విచ్చేయు చున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవి కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పారిశ్రామికవేత్త, కనిగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి కోరారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని వేరువేరు ప్రదేశాల్లో పేకాట ఆడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించామని చందోలు ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3650 రూపాయలు అలాగే చందోలు గ్రామం శివారులోని పొలాల్లో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1500 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.మండల పరిధిలో ఎవరైనా సరే చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని, అట్టివారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

మృతుల కుటుంబ సభ్యులను రాము పరామర్శ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని కూచినపూడి, గురువుపాలెం పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఇటీవల అనారోగ్య కారణాలతో అకాల మృతి చెందిన యేమినేని హరి శంకర్, రేపూరి ఆనందరావు, మోర్ల యానాది, బొర్రా అక్కమ్మ, రాట్నాల సాంబశివరావు, వీరంకి వెంకట సుబ్బమ్మ, కొలసాని నాంచారమ్మల కుటుంబ సభ్యులను రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్ఫూర్తితో ఆదివారం టీడీపీ రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయనతో పాటు నల్లపాటి ఎల్లయ్య, గుర్విందపల్లి రామారావు, బొర్రా సూర్యరాజు, చంద్రమౌళి, ఇంకొల్లు ఉమా, అర్జున్, బందారు , పులగం దుర్గ, చిరంజీవి, ఉప్పల జానీ, మోర్ల కొండలు, నాని, గాదె అనిల్ కుమార్లు కార్యకర్తలు ఉన్నారు.

25న 'తాళిబజావ్' పేరుతో కాంగ్రెస్ నిరసన

- వంద రోజుల పాలనలో సంక్షేమం నిల్... అభివృద్ధి శూన్యం...
- సూపర్ సిక్స్ పథకాలు అమలు ఎప్పుడు?
- నిద్రావస్థలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిద్రలేపేందుకే! తాళిబజావ్ కార్యక్రమం.
- డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా

విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్రంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షం వంద రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి "సూపర్ సిక్స్ పథకాలను "అమలు పరచకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ నిర్ణయం మేరకు పిసిసి చీఫ్ శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం ఈనెల 25వ తేదీ బుధవారం జిల్లా కేంద్రమైన ఒంగోలులోని కలెక్టరేట్ ఎదుట " "తాళిబజావ్" పేరిట నిద్రావస్తలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని మేలు కొలిపేందుకు !నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. మరి ముఖ్యంగా 2024 శాసనసభ, పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులుగా పోటీ చేసిన వారు ప్రధాన భాధ్యత తీసుకొని తమ, తమ అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఎక్కువ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

'ఇది మంచి ప్రభుత్వం' : యారవ

విశాలాంధ్ర-పామూరు : ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వందరోజుల పాలన లో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని కొనియాగబడిందని మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం స్థానిక గోపాలపురంలో పాలపర్తి రమణయ్య జరిగిన మంచి ప్రభుత్వం కార్యక్రమము లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ సందర్భంగా మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటి గోడలకు అంటిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి.వి మనోహర్,బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, జనసేన నాయకులు దర్శి ఏడుకొండలు, బూత్ కమిటీ ఇన్చార్జి అబ్బారెడ్డి రాజా, మండ్ల రమణయ్య, డి మాల్యాద్రి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

లడ్డు కల్తీ అవినీతిలో సిబిఐ విచారణ జరపాలి

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా చైర్మన్ కుర్రా సూర్యనారాయణ

విశాలాంధ్ర-చీరాల:తిరుపతి లడ్డు నాణ్యతలో జరిగిన కల్తీ అక్రమాలపై సిబిఐ విచారణ జరపాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌత్ ఇండియా చైర్మన్ కుర్రా సూర్యనారాయణ అన్నారు.ఆదివారం చీరాలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తిరుపతి లడ్డు తయారీలో ఉందన్నారు. టీటీడీ అత్యంత కీలకమైన పదవుల్లో బడా రాజకీయ నాయకులను నియ మించి ఐదేళ్లపాటు జగన్మోహన్ రెడ్డి మాఫియాను నడిపారని, కోట్లమంది ప్రజలు మహా ప్రసాదంగా భావించే తిరుపతి లడ్డులో మోసానికి పాల్పడిన జగన్మోహన్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకో వాలని, హిందూ దేవాలయాలకు మూలమైన తిరుమల తిరుపతిలో రాజకీయానికి సంబంధం లేని,ఆధ్యాత్మిక, సామాజిక సేవకులను టీటీడీ బోర్డులో నియమించాలని కోరారు.

ఎస్సై మాధవరావును కలిసిన తిరుపతిరెడ్డి



విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హెచ్ఎం పాడు మండల పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్సై కె మాధవరావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం మండల టీడీపీ మాజీ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జి గాయం తిరపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలసి ఎస్సై మాధవరావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటపాటి శేషయ్య,సానికొమ్ము బ్రహ్మారెడ్డి,గంగిరెడ్డి రమేష్ రెడ్డి, మాసేపోగు ఎర్రయ్య,కుందురు బ్రహ్మారెడ్డి,బెంజి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం నూతన ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ ఆర్ సుమన్‌ని జనసేన నాయకులు జానపాటి రాజా, ఉల్లిపాయల సుబ్బరాయుడు, ఊసా శ్రీనివాసులు, యారవ వెంకటేశ్వర్లు సమ్మన తిరుపతి, పోర్ల రాంబాబు, సంగిశెట్టి సాయి, తోట బాబు మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపారు.

సమాజ సేవే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యం

విశాలాంధ్ర-మార్కాపురం : సమాజ సేవే లక్ష్యంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం ఆదివారం స్థానిక శుభం కళ్యాణ మండపంలో పట్టణ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గుంటక వనజాక్షి మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థలో రాష్ట్రంలో ఇప్పటివరకు 70,000 మంది పైగా సభ్యులు ఉన్నారని అన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ మహోన్నతమైన లక్ష్యంతో రామచంద్ర రెడ్డి స్థాపించిన మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ నేడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించిందని ఆమె అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరోవైపు సమాజానికి స్ఫూర్తి కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతిభవంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ బోధన తోపాటు పేదలకు ఉచిత వైద్య శిబిరాలు అందించడం జరుగుతుందని అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టేందుకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని అన్నారు. మార్కాపురం పట్టణంలో కులాలకు, మతాలకు, వర్గాలకు

అతీతంగా ఉచిత మార్చురీ ఫ్రీజర్లు, ఉచిత శాంతి రథాలు అందిస్తున్నామని అన్నారు. అలాగే నిరుపేదలైన మహిళలకు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు వారికి ఉచితంగా కుట్టు మిషన్లను అందించడం జరిగిందని ఆమె అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్న దాతలకు ఈ సందర్భంగా గుంటక వనజాక్షి ధన్యవాదాలు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన కమిటీ మరింత సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి గుంటక చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు ఆర్ కె జి. నరసింహం పాల్గొన్నారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా వెలిశెట్టి చలమయ్య,ఉపాధ్యక్షులుగా, సీహెచ్ సుబ్బారావు, సెక్రటరీగా గుంటక చెన్నారెడ్డి, సహాయ కార్యదర్శిగా రావి క్రింది కిరణ్, అవేర్ నెస్ సెక్రటరి గా కొణిజేటి రమేష్, విద్యా కార్యదర్శిగా నారాయణం లావణ్య,హెల్త్ మెడికల్ సెక్రటరీగా కంచర్ల చెన్న కృష్ణ గౌడ్, ఏమరెన్సీ సర్వీసెస్ సెక్రటరీగా నటుకుల వెంకట కృష్ణ,కోశాధికారిగా గంగిశెట్టి కిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు.

ఇందిరా పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర-తర్లుపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది అక్టోబర్లో 75 సంవత్సరాల వజ్రోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముత్తోజు సుధాకర్ యుద్ధ ప్రాతిపదికన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రజలు, పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్చుకొని విజ్ఞానవంతులుగా ఉన్నత స్థాయికి ఎదిగిన మహోన్నతుని అందరూ పాఠశాల అభివృద్ధిపై సంఘాలుగా ఏర్పడి ప్రేమ, మమకారంతో ఎవరికి తోచిన ఆర్థిక సహాయం చేస్తూ ఉన్న క్రమంలో తర్లుపాడు మండల జడ్పీటీసీ సభ్యురాలు వెన్నా ఇందిరా , మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయ కర్త హనుమారెడ్డిలు 50వేల75 రూపాయల విరాళాన్ని ఇచ్చి వారి దాతృత్వాన్ని చాటు కున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ముళ్ళ పొదలు తొలగింపు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామం నుండి తర్లుపాడు గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్లచెట్ల పొదలు దట్టంగా ఉండటంతో తరచుగా వాహనదారులకు ప్రమాదాలు సంభవిస్తాయన్న ఉద్దేశంతో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో ముళ్ళ పొదలను తొలగించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని యూత్ నాయకులు చీకటి శివకాశి, గద్దం రామాంజనేయులు తెలిపారు. ఈ విధంగా చేయడంతో దారి పొడవునా ఉన్న మూల మలుపుల్లో పలుసార్లు ప్రమాదాలకు బాటసారులు గురయ్యేవారు అన్నారు.ఈ విధంగా చేయడంతో చాలావరకు ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. యూత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వాహనదారులు, రెండు గ్రామ ప్రజలు భగత్ సింగ్ యూత్ వారిని అభినందించారు. భవిష్యత్తులో ప్రతి కార్యక్రమంలో మేము సైతం ఉంటామని వారు పేర్కొన్నారు.

ఎస్సైకు సత్కారం

విశాలాంధ్ర-కొమరోలు : ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా వచ్చిన కొమరోలు ఎస్ఐ వెంకటేశ్వర నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలని ప్రచారంలో భాగంగా కలవడం జరిగిందని బి.ఎన్.ఆర్ తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్స్ కొలగట్ల పెద్ద గురవయ్య స్వీట్స్ అందించి ఇరువురు ఎస్సైని శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రబాబుకు అభినందనలు

విశాలాంధ్ర-ఒంగోలు: ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ని జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు మంగళగిరిలో కలిసి ఇటీవల విజయవాడలో సంభవించిన అకాల వర్షాలకు గురైన ప్రజానీకాన్ని సకాలంలో యుద్ధ ప్రాతిపదికన ఆదుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. సుమారు పది సంవత్సరాల క్రితం విశాఖపట్నంలో హుద్ హుద్ తుఫానుకు గురైన ప్రాంతాలలో కూడా ఇదే విధంగా సకాలంలో ఆదుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రజల మన్ననలే కాకుండా దేశంలోని అన్ని రాజకీయ నాయకుల ప్రశంసలు పొందిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని కృష్ణారావు అన్నారు. విజయవాడలో ధన, ప్రాణ నష్టం జరిగిన ప్రతి బాధితుడికి సకాలంలో నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కృష్ణారావు కోరారు.

ఎస్సై మాధవరావును కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హెచ్ఎం పాడు మండల పోలీస్ స్టేషన్ సందు నూతన ఎస్సై కె మాధవరావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం మండల వైసిపి నాయకులు సందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి,మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి మరియు తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు మర్యాదపూర్వకంగా కలసి ఎస్సై మాధవరావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పీసీసీ ప్రధాన కార్యదర్శిగా 'ఈదా'

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఈదా సుధాకర్‌రెడ్డి ఎంపికయ్యారు.ఈమేర రాష్ట్ర అధ్యఇురాలు వైఎస్ షర్మిల నుండి నియామకపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఈదా సుధాకర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినటువంటి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే , కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ , ఏఐసిసి ఆర్గనైజేషన్ జన సెక్రటరీ పార్లమెంట్ సభ్యులు కేసి వేణుగోపాల్ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఆంధ్ర ప్రదేశ్ పార్టీ వ్యవహారాల బాధ్యులు మాణిక్యం ఠాగూర్‌కి, రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల రెడ్డికి, సిడబ్ల్యుసి సభ్యులు ఎన్ రఘువీరా రెడ్డికి, గిడుగు రుద్రరాజుకి ,మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావుకి ,ఏఐసిసి కార్యదర్శి ఝార్ఖండ్ వ్యవహారాల ఇన్‌ఛార్జి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్‌కి

హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నూతనంగా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమింపబడినటువంటి షేక్ సైదాకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున రావు, జిల్లా ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి, పీసీసీ సభ్యులు ఎస్కే రసూల్, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగపూడి బుజ్జి, జిల్లా ఐఎన్టీయూసీ చైర్మన్ ఉంగరాల శ్రీనివాసరావు, జిల్లా లీగల్ సెల్లు చైర్మన్ సుదర్శన రవి, రాష్ట్ర నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా నాయకులు జాకాబ్, ఒంగోలు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గిద్యోను తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర బాపట్ల : బాపట్ల సూర్యలంక సముద్రతీర సమీపంలో జరిగిన హత్య కేసులో నింధితుడిని బాపట్ల రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈఘటనపై బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించి ఆదివారం నింధితుడిని పత్రికా సమావేశంలో మీడియా ముందు ఉంచారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బాపట్ల పట్టణం హనుమంతరావుకాలనీ గత కొన్ని సంవత్సరాలు నివాసం ఉంటున్న బి. ఏసుబాబు (45) అనే వ్యక్తి ఫైనాన్సు డబ్బులు ఇస్తూ జీవనాన్ని కొనసాగించేవాడు. అయితే ఈనెల 16వ తేదిన అతని వద్ద పనిచేసే కొక్కిలి గడ్డ చంద్రశేఖర్ అనే వ్యక్తి డబ్బులు వసూళ్ళు చేయటానికి మృతుడు ఏసుబాబును పిలవగా తన ద్విచక్రవాహనంపై ఆదర్శనగర్ వద్ద చంద్రశేఖర్ను ఎక్కించుకొని సూర్యలంక వెళుతుండగా మార్గ మధ్యంలో నింధితుడు చంద్రశేఖర్ ద్విచక్రవాహనాన్ని చప్టా వద్ద

ఆపమన్నాడు. డబ్బులు విషయంలో చంద్రశేఖర్ మృతుడు ఏసుబాబుతో గొడవపడి తన వెంట తెచ్చుకున్న కోడికత్తితో ఏసుబాబును మెడపై, శరీర భాగాలలో పొడిచాడు. ఇంతలో మృతుడు ఏసుబాబు అతని నుండి తప్పించుకొని తన బండిపై సూర్యలంక గ్రామానికి చేరుకొని దోమ వెంకట్రావు అనే కిరాణా షాపు వద్ద పడిపోయి తనని కొక్కిలిగడ్డ చంద్రశేఖర్ అనే వ్యక్తి ఫైనాన్స్ డబ్బుల విషయంలో గొడవపడి చంపాలనే ఉద్దేశ్యంతో కత్తితో పొడిచినట్లు గోవర్ధన్ అనే వ్యక్తికి తెలిపి చనిపోవటం జరిగింద ఉన్నారు. ఈ విషయంపై మృతుడి భార్య అములు, స్థానిక ఆధారాల మేరకు బాపట్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఈనెల 22వ తేదిన సూర్యలంకరోడ్డులోని పందెంకోడి రెస్టారెంట్ సమీపంలో రూరల్ సీఐ కె.గంగాధర్ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేయటం జరిగిందని తెలిపారు. కేసు దర్యాప్తు వేగవంతంగా ని ర్వహించి భౌతిక సాక్ష్యాధారాలను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సేకరించిన ఆధారాలు ఒకదానికొకటి క్రోడీకరించుకొని సంబంధిత న్యాయ స్థానంలో ముద్దాయిలపై ఛార్జిషీట్లు లు దాఖలు చేసి న్యాయ స్థానంలో ముద్దాయికి కఠినమైన శిక్షపడేవిధంగా చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. కేసు చేదనలో విశిష్ట కృషి చేసిన అడిషనల్ ఎస్పీ టిప్ విఠలేశ్వర్, టాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, రూరల్ సీఐ కె.గంగాధర్, రూరల్ పోలీసులను ఎస్పీ అభినందించారు.

రత్నమ్మకు ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని జాగర్లమూడి గ్రామానికి చెందిన ధూళిపాళ్ళ వెంకటస్వామి మాతృమూర్తి రత్నమ్మ దశదినకర్మలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, రాయపాటి సీతయ్య, వజ్జా సుబ్బరామయ్య, కోయ సతీష్, కొరటాల వంశీకృష్ణ, కర్లపూడి నారాయణ స్వామి, సింగ్ చంద్రశేఖర్, ఈరపనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్, దరువూరి వీరయ్య చౌదరి, వరద, బట్టు శ్రీనివాస్ రావు, షేక్ భాష తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా చేకూర్చడమే పొలం పిలుస్తోంది లక్ష్యం: మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : రైతులకు క్షేత్ర సమస్యలను తక్షణమే పరిష్కరించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేకూర్చడమే పొలం పిలుస్తోంది కార్యక్రమ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజకవర్గ వ్యవసాయ అధికారుల పొలం పిలుస్తోంది కార్యక్రమం పోస్టర్‌ను ఆదివారం మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తారని, ముందుగా వ్యవసాయ, అనుబంధ శాఖలైన పశు సంవర్ధక శాఖ, ఉద్యాన శాఖ, మార్కెటింగ్ శాఖ శాస్త్రవేత్తలు కలిసి పంట పొలాలను పరిశీలించి తదుపరి గ్రామసభలు నిర్వహించి వారి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అద్దంకి, మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్, శ్రీనివాసరావు, వ్యవసాయాధి కారులు కొర్రపాటి వెంకటకృష్ణ, సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, ఎస్వీపీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరు మారిస్తే పోరాటం తప్పదు

విశాలాంధ్ర-చీరాల : పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మారిస్తే పోరాటం తప్పదని పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి బాపట్ల జిల్లా అధ్యక్షులు గుడివాడ వేణుగోపాల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి చీరాలలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు గుడివాడ వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పొట్టిశ్రీరాములు పేరు మార్పు నిర్ణయం మార్చుకోవాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలుగు రాష్ట్రాలలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి వుంటుందని అన్నారు. అనంతరం బాపట్ల జిల్లా అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు తదితరులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వరద బాధితుల కుటుంబాలు సర్వే

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర-బాపట్ల : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద విపత్తునకు జలదిగ్బంధంలో చిక్కు కున్న కుటుంబాలన్నింటిని పక్కాగా సర్వే చేశామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. వరద విపత్తునకు గురైన ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రెవెన్యూ శాఖ విప త్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడి య ఆదివారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో నష్టం జరిగిన పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. సచివాల యాల వద్ద అర్హుల జాబితా నోటీసు బోర్డులో ప్రచురించాలన్నారు. సర్వేలో నమోదు కాని వారు తమ సమస్యలపై ఫిర్యాదులు చేసుకోవ డానికి సచివాలయంలో లాగిన్ ఇస్తామని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన బాపట్ల జిల్లాలోని 24 లంక గ్రామాల ప్రజలకు పూర్తిగా నష్టం వాటిల్లిందని సిసోడియాకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివరించారు. ఆ గ్రామాలన్నీ జలదిగ్బంధంలో ఉండగా తదుపరి సహాయక చర్యలు చేపట్టామన్నారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్య టించి పక్కాగా సర్వే నిర్వహించా యన్నారు. 499 మంది లబ్దిదారుల ఈకేవైసీ ప్రక్రియ మిగిలిపో యిందన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తడంతో 200 మంది వివరాలు సర్వే యాప్‌లోనే సూపర్‌వైజర్ లాగి న్‌లో ఉండిపోయాయని చెప్పారు. మరో 250 మంది వివరాలకు సర్వే చేసిన వారి ఐడి నెంబర్ చూపడం లేద న్నారు. 490 చిన్న చిన్న సమస్యలు తలెత్తయని వాటి పరిష్కారానికి అనుమతి ఇవ్వాలన్నారు. వరద నష్టపరిహారానికి అర్హులైన వారి జాబితా సచివాలయాల వద్ద ప్రకటిస్తామన్నారు. సామాజిక తనిఖీ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే లంక గ్రామాలలోని ప్రజలు ఫిర్యాదులు చేసుకోవడానికి సచివాలయాలకు లాగిన్ కేటాయించాలన్నారు. ప్రజలు ఎవరైనా ఆన్‌లైన్‌లో తమ పేర్లు చూసుకోవడానికి పబ్లిక్ డొమైన్‌లో వివరాలను నిక్షిప్తం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జల వనరులు, వ్యవసాయ, మత్స్యశాఖ అధికారులు మల్లికార్జున, రామకృష్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పంతోనే ఉచిత కంటి వైద్య శిబిరాలు

-అన్నదాతలకు అండగా ప్రభుత్వం

-ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర-పర్చూరు : ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే నిరంతరం ఉచిత కంటి వైద్య శిబిరాలు, హెల్త్ క్యాంపులు రాజకీయాలకతీతంగా కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు పేర్కొన్నారు. ఆదివారం పర్చూరులోని వైయర్ హైస్కూల్లో నోవా అగ్రి గ్రూప్స్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక యజ్ఞంలో పవిత్ర ఆశయంతో రాజకీయాలకతీతంగా, కులమతాలకతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లు దుర్మార్గం పాలన కొనసాగిందని ధ్వజమెత్తారు. కనీసం పేద ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు సైతం ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాలను సైతం రాజకీయం చేశారని మండిపడ్డారు. క్యాంపుల ద్వారా తనకేదో మంచి పేరు వస్తోందని దురుద్దేశంతో కుట్రలకు పాల్ప డ్డారని పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా 200కు పైగా ఉచిత వైద్య క్యాంపులు నిర్వహించి అనేకమందికి కంటిచూపు కల్పించామన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తలంపు పట్టుదలతో వేధింపులు, కేసు లను తట్టుకొని నిరంతరం ప్రజాసేవ కొనసా గించానని చెప్పారు. సేవా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిరంతరం కొనసాగించడమే తన ఆశయం అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందు చూపు లేకపోవడం వల్ల రైతులు అనేక కష్టాలుపడ్డారని చెప్పారు. ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి హాజరైన ప్రజలందరికీ అన్నదానం చేశారు. వైద్య శిబిరానికి 652 మంది హాజరుకాగా 315 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, జనసేన రాష్ట్ర కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-యద్దనపూడి : విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండలంలోని చింత పల్లిపాడు గ్రామస్తులు రూ.65 వేలు, రూ.60 వేల విలువ గల రెండు చెక్కులను వేరు వేరుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమ క్షంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి పాలన అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు ఎప్పుడూ అండగా ఉంటా రని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, కర్లపూడి నారాయణ స్వా మి, గోరంట్ల సాంబశివరావులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-వేటపాలెం : రోటరీ క్లబ్, బీబీహెచ్ జూనియర్ కాలేజీ 92వ బ్యాచ్, పెదకాకాని శంకర్ నేత్రాలయం వేటపాలెం బీబీహెచ్ జూనియర్ కాలేజీలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని వేటపాలెం సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు ఏవీ సురేష్ బాబు, కార్యదర్శి వి.లక్ష్మణస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, మాజీ అధ్యక్షులు బట్ట మోహన్ రావు, కొత్త వాసు, నున్న నాగేంద్రరావు, పొగడదండ రవికుమార్, కారంచేడు శివరామకృష్ణ, ప్రత్తి వెంకట సుబ్బారావు, పద్మనాభ శ్రీనివాసరావు, కళాశాల కరస్పాండెంట్ చల్ల వాసుదేవరావు, ఆర్గనైజర్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అంకమ్మరావుకు 'పడవల లక్ష్మణస్వామి స్ఫూర్తి పురస్కారం' ప్రదానం

విశాలాంధ్ర-ఒంగోలు: కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థ మరియు ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్యల అధ్యక్షులయిన డాక్టర్ నూనె అంకమ్మరావుకు "శ్రీ పడవల లక్ష్మణస్వామి స్మారక స్ఫూర్తి పురస్కారం -2024" ను ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేశారు.అనంతరం అంకమ్మ రావు చేస్తున్న సాహిత్య కృషిని కొనియా డారు.కోదూరి ఏకాంబరేశ్వర బాబు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా బండారుపల్లి హేమంత్ కుమార్,పోలుదాసు రామకృష్ణ, అంగలకుదిటి నాగవీరభద్రాచారి,చందలూరి బాల వెంకటేశ్వరరావు, గౌరవ అతిథులుగా డాక్టర్ అందెమురళి వరప్రసాదరావు , ప్రసాద్ , వెన్నెల గంటి సీతారామాంజనేయ శర్మ,ఆవుల దయాకర రెడ్డి,జూటూరి సీతారామ శాస్త్రి, వేములపాటి దాశరథి తదితరులు పాల్గొన్నారు.సభా నిర్వాహకు లుగా మంత్రి కృష్ణ మోహన్,పవని భానుచంద్ర మూర్తులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ,మాగిశెట్టి సురేష్ బాబు,పాలెం శ్రీనివాస రావు,గాదేపల్లి దివాకర దత్తు, బత్తుల బ్రహ్మారెడ్డి, మిడసల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.